తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
గురువారం
17 జూలై 2025
పేజీలు : 08
Follow :



చిల్కానగర్ డివిజన్‌లో అభివృద్ధి పథంలో మరో మైలురాయి! 59 లక్షల రూపాయలతో వివిధ కాలనీలు, బస్తీలలో సీసీ రోడ్లు, స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్‌లైన్ వంటి అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్‌లు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం చిల్కానగర్ ప్రజలలో కొత్త ఆశలను రేకెత్తించింది.

- 59 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల

# అభివృద్ధిలో నంబర్ 1 చిల్కానగర్ డివిజన్

**ఉప్పల్ జూలై 16 ( జనం సాక్షి):**
చిల్కానగర్ డివిజన్‌లో వివిధ కాలనీలలో, బస్తీలలో సుమారు 59 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్‌లో సుమారు 95 కోట్ల నిధులతో గత నాలుగున్నర సంవత్సరాలలో అభివృద్ధి పనులు చేపట్టామని ఇంకా చేయవలసిన పనులు ఉన్నాయని వాటిని కూడా దశలవారీగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చిరు.
కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి డివిజన్ ఎలక్షన్ సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని కొన్ని కాలనీలలో మరియు బస్తీలలో శివరేజ్ కొత్త లైన్లు వేయాల్సిన అవసరం ఉన్నదని దానివల్ల కొన్ని సీసీ రోడ్ల పనులు జాప్యం అవుతున్నాయని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి  చిల్కానగర్ డివిజన్ కి నిధుల విషయంలో పెద్ద ఎత్తున సహకరిస్తున్నారని వారికి చిలికానగర్ డివిజన్ ప్రజల తరఫున మరియు మా తరఫున ప్రత్యేక ధన్యవాదాలు

➤ మిగతా 2లో..

## రాష్ట్రంలో విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న రేవంత్ సర్కార్

సిరిపురం ఎస్సీ హాస్టల్, మర్పల్లి కేజీబీవీని సందర్శించిన  మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



మెయిన్‌లో..

## ప్రతి ఒక్కరూ బాధ్యతతో మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవావాలి

పచ్చని తెలంగాణ లక్ష్యంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి : చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



మెయిన్‌లో..



## పింఛన్లు పెంచకుంటే సీఎం రాజీనామా చేయాలి

### ఆగస్టు 13న హైదరాబాద్‌లో దివ్యాంగుల మహాగర్జన : మందకృష్ణ

**అల్వాల్, జూలై 16 (జనంసాక్షి):** ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. ఆగస్టు 13న హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో దివ్యాంగుల మహాగర్జన చలో హైదరాబాద్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ మహాగర్జనకు సంబంధించి బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నేరేడ్‌మెట్‌లో నిర్వహించిన జిల్లా సన్నాహక సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో చేసిన హామీలను నెరవేర్చకుండా పేదల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తీవ్రంగా విమర్శించారు. గత 20 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో ఉన్నప్పటికీ సామాజిక పింఛన్లు, దివ్యాంగుల పింఛన్లు పెంచడంలో పురోగతి లేదన్నారు. ముఖ్యంగా తీవ్ర వైకల్యం కలిగిన కండరాల క్షీణత వ్యాధిగ్రస్తులకు నెలకు రూ.15 వేల పింఛన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.
కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రకారం సామాజిక పింఛన్ రూ.4 వేలు, దివ్యాంగుల పింఛన్ రూ.6 వేలు, కండరాల క్షీణత బాధితులకు రూ.15 వేలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆరోగ్యశ్రీ, వృద్ధాప్య పింఛన్, వితంతు పింఛన్, బియ్యం పంపిణీ వంటి పథకాల అమలులో జాప్యం తలెత్తుతోందని చెప్పారు. వికలాంగులకు కొత్తగా

➤ మిగతా 2లో..

## బోనాల చెక్కుల వివాదంపై డీజీపీ, సీపీని కలిసిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, జూలై 16 (జనంసాక్షి):**
శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, అల్వాల్‌లో నిన్న జరిగిన బోనాల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రోటోకాల్ ఉల్లంఘనపై మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) డాక్టర్ జితేందర్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతిలను బుధవారం విడిగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు, పార్టీ నాయకులతో కలిసి ప్రోటోకాల్ ఉల్లంఘన అంశంపై ప్రత్యేక వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా డీజీపీ జితేందర్, సీపీ అవినాష్ మహంతి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ప్రజా ప్రతినిధుల గౌరవాన్ని కాపాడేందుకు తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చినట్టు తెలిపారు.
ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనిల్ కిషోర్ గౌడ్, బద్దం పరశురామ్ రెడ్డి, ఏకే మురుగేష్, డోలి రమేష్, హేమంత్ పటేల్, ఢిల్లీ పరమేష్, చిందం శ్రీనివాస్, శివ గౌడ్, మోసిన్, సందీప్, శైలేందర్, దినేష్, సుమన్ గౌడ్, సురేష్, పవన్, ప్రశాంత్ రెడ్డి, రేవంత్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, లడ్డు నరేందర్ రెడ్డి, అనిల్ కిషోర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి



**శంకర్ పల్లి జూలై 16(జనం సాక్షి) :**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని  మెజార్టీ స్థానాలన్నీ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులే గెలుపొందే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సూచించారు.శంకర్పల్లి మండలం జన్వాడ  టిఆర్ఎస్ పార్టీ నాయకుడు గౌడిచర్ల వెంకటేష్ ఫామ్ హౌస్ లో బుధవారం మండల పార్టీ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మళ్లీ టిఆర్ఎస్ పార్టీ, కేసీఆర్

➤ మిగతా 2లో..

# గులాబి గూటికి చేరిన హస్తం నాయకులు

- కాంగ్రెస్ ప్రజా పాలన వైఫల్యంతోనే బారాసలో చేరికలు
- కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్



**కడ్తాల్ జూలై 16(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వైఫల్యానికి గురైందని,6 గ్యారెంటీ లంటూ అమలు కాని హామీలను ఇచ్చి అడ్డదారిలో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్‌తో ప్రజలు అనేక ఇబ్బందుల కు గురవుతున్నారని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి బీఆర్ఎస్ నేత జర్పుల దశరథ్ నాయక్ అన్నారు.రేవంత్ రెడ్డి సర్కార్‌కు పరిపాలనపై సరైన అవగాహన లేక రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని మండిపడ్డారు.కెసిఆర్ పాలనతో పోలిస్తే రేవంత్ పాలన నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని అన్నారు.తెలంగాణ ప్రజలు మళ్లీ కెసిఆర్,జైపాల్ యాదవ్ నాయకత్వాన్నే కోరుకుంటున్నారని స్పష్టం చేశారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి గుణపాఠం చెప్తారన్న నమ్మకం ఆయన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మక్తమాదారం గ్రామానికి చెందిన మర్ల రాజేందర్ యాదవ్ కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు.కేసీఆర్ పై నమ్మకంతో గులాబీ గూటికి చేరిన రాజేందర్ యాదవ్,కు బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీ నేతలు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సులోచన సాయిలు, భాగ్యమ్మ, జంగయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు జలీల్, చందు, సోమ్లా, కిషన్, జగన్, రాజేష్, శ్రీకాంత్, లచ్చిరాం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిధులు మంజూరైన ఆసుపత్రి నిర్మించడంలో అలసత్వం ఎందుకు

- గతంలోనే కడ్తాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 1.43 కోట్లు మంజూరు
- వెంటనే ఆస్పత్రి నిర్మాణ పనులు చేపట్టాలి
- మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి



**కడ్తాల్ జూలై 16(జనంసాక్షి):** ప్రజల సంక్షేమం,ఆరోగ్య భద్రత కోసం గత ప్రభుత్వ హయాంలో స్థానిక మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ సహకారంతో మంజూరైన ప్రభుత్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నరసింహ రెడ్డి అన్నారు.బుధవారం కడ్తాల్ మాజీ సర్పంచ్ స్థానిక నేతలతో కలిసి హైదరాబాద్ లో ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకుల కార్యాలయంలో సీపీఓ,కు ఆసుపత్రి ఏర్పాటు కొరకు వినతిపత్రం అందజేసి,వెంటనే నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో కేంద్ర 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా తెలంగాణ వ్యాప్తంగా 42 ప్రభుత్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు 66 కోట్ల రూపాయల వ్యయంతో మంజూరి అయ్యాయని అన్నారు.1 కోటి 43 లక్షల వ్యయంతో నిర్మాణాలు చేపట్టాలని గతంలో ఉత్తర్వులు వెలువడ్డప్పటికిని ఎన్నికల నియమావళితో ఆసుపత్రి నిర్మాణంలో కొంత జాప్యం జరిగిందని అన్నారు.నిత్యం రద్దీగా ఉండే జాతీయ రహదారిని అనుసరించి ఉన్న కడ్తాల్ మండల కేంద్రంలో ప్రభుత్వాసుపత్రి లేమితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ మేరకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని మంజూరి అయిన ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బొప్పిడి గోపాల్,మాజీ రైతు కోఆర్డినేటర్ జోగు వీరయ్య,నాయకులు యాదయ్య గౌడ్,బాలకృష్ణ,పర్వతాలు,వంశీ తదితరులు ఉన్నారు.

# చందు నాయక్ హత్యకేసు దర్యాప్తు ముమ్మరం

## గుడిసెల విషయంలో తలెత్తిన గొడవలే హత్యకు కారణం



మలక్ పేట, జూలై 16: మూసారాంబాగ్‌లోని శాలివాహన నగర్ పార్కు వద్ద సీపీ ఐ నాయకుడు కేతావత్ చందు నాయక్ రాథోడ్‌ను కాల్చి చంపిన కేసులో పోలీసు లు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ హత్య కేసులో ప్రధాన నిందితులు రాజేశ్ అలియాస్ రాజన్న, ప్రశాంత్, ఏడుకొండలు, మరో వ్యక్తి కాగా, మరో ఐదుగురు కందు ల సుధాకర్, రాయుడు, మున్నా అలియాస్ మహమ్మద్ మున్నా, రవీంద్రాచారి, యాదిరెడ్డి లు పరోక్షంగా వీరికి సహకరించినట్లు తెలుస్తోంది. అయితే ప్రధాన నిందితులు మంగళవారం కాల్పులు జరిపిన అనంతరం కారును సెల్ఫ్ డ్రైవింగ్ ఏజెన్సీకి అప్పగించి.. పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు సమాచారం ఉన్నప్పటికీ, పోలీసులు మాత్రం ధ్రువీకరించడం లేదు.

ప్రధానంగా ఈ హత్య కుంట్లూరు రావి నారాయణరెడ్డి నగర్ కాలనీ సమీపంలోని ప్రభుత్వ భూమిలో వేసిన గుడిసెల విషయంలో జరిగిన ఆర్థిక లావాదేవీలతోనే జ రిగినట్లు తెలుస్తున్నది. రాజన్న, కందుల సుధాకర్, మున్నా, రవీంద్రాచారి, యాదిరెడ్డిలు గుడిసె వాసుల వద్ద అక్రమంగా డబ్బులు వసూలు చేయడాన్ని చందు నాయక్ తీవ్రంగా వ్యతిరేకించి.. వారు వేయించిన గుడిసెలను కూల్చి వేయించడంతో ఇరువురికి మధ్య తీవ్రస్థాయిలో గొ డవలు జరిగినట్లు సమాచారం. దాంతో చందునాయక్‌పై కోపం పెంచుకున్న రాజ న్న, అతని సహచరులు చందు నాయక్ హత్యకు కుట్ర పన్నినట్లు తెలుస్తున్నది. గతంలో చందు నాయక్‌తో కలిసి పనిచేసిన రాజన్న అతని సహచరులు అనేక భూ సెటిల్మెంట్లు కూడా చేశారని, అయితే వాటి కి సంబంధించిన డబ్బులు రాజన్నకు ఇస్తానని చందు నాయక్ ఇవ్వకపోవడంతో వారిమధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకున్నట్లు సమాచారం. 2011లో సాయినగర్‌లోని ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేయించి వారికి పట్టాలు ఇప్పించడంలో చందు నాయక్ ప్రధాన పాత్ర పోషించగా, అక్కడ కూడా పలువురితో విభేదాలు తలెత్తినట్లు సమాచారం. పాత కక్షలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీల విషయంలోనే ఈ హత్య జరిగినట్లు తెలుస్తోంది. దాంతోపాటు అక్రమ సంబంధం కూడా ఈ హత్యకు కారణమై ఉండొచ్చునని పోలీసులు భావిస్తున్నట్లు సమాచారం. నిందితులను పట్టుకోవడం కోసం పది ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు సీఐ నరేశ్ తెలిపారు. కాగా.. 9 మంది నిందితులు పోలీసుల అదుపులోఉన్నట్లు సమాచారం.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాజేసి.. డబ్బులు డ్రా

బంజారాహిల్స్, జూలై 16: అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందిన వ్యక్తుల పేరుతో జారీ అయిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాజేసిన ఘటనలో ఇద్దరు నిందితులను జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా చేరియాల్ మండలానికి చెందిన రాల్లబండి వెంకటేశ్ అనారోగ్య సమస్యలతో 2022 జూన్‌లో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరగా.. సర్జరీ చేశాడు. మూడునెలల తర్వాత సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. ఇటీవల తన సీఎంఆర్ఎఫ్ చెక్కు గురించి వాకబ్ చేయగా రూ.45వేల చెక్కు జారీ అయిన ట్లు, జూబ్లీహిల్స్‌లోని ఎస్‌బీఐలో చెక్కును వేసి డబ్బులు డ్రా చేసుకున్నట్లు తేలింది. దీంతో బాధితుడు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా దర్యాప్తు చేపట్టి నిందితులైన సికింద్రాబాద్ మెట్టుగూడకు చెందిన జోగుల నరేశ్‌కుమార్(42), హస్తినాపురం ప్రాంతానికి చెందిన బాలగోని వెంకటేశ్‌లను బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కుతరలించారు.

# అభివృద్ధిలో నంబర్ 1 చిల్కానగర్ డివిజన్

తెలుపుతూ మిగతా కాలనీలలో మరియు బస్తీలలో పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను దశలవారీగా పూర్తి చేస్తామని అన్నారు.ఈ రోజు శంకుస్థాపన చేసిన సిసి రోడ్ల మరియు స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ కాలనీల వివరాలు. బీరప్ప గడ్డ, శ్రీనగర్ కాలనీ, ధర్మపురి కాలనీ, బ్యాంక్ కాలనీ ,న్యూ రామ్ నగర్ కాలనీ, కుమ్మరి కుంట.

కార్యక్రమంలో డిఈ వెన్నెల గౌడ్ , ఏఈ రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు,పలు కాలనీల బీరప్ప గడ్డ, శ్రీనగర్ కాలనీ, ధర్మపురి కాలనీ, బ్యాంక్ కాలనీ ,న్యూ రామ్ నగర్ కాలనీ , కుమ్మరి కుంట . అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు బస్తీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి

పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కొన్ని రోజుల్లోనే కాంగ్రెస్ పాలన పట్ల తీవ్ర వ్యతిరేకత రావడం వారు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడమేనని పేర్కొన్నారు.శంకర్పల్లి మండలంలో త్వరలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించాలని సూచించారు.ప్రతిపక్షంలో ఉంటేనే నాయకులుగా ఎదిగే అవకాశం ఉందని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని సూచించారు.15 నెలల కాంగ్రెస్ పాలనలో మూడుసార్లు రైతు భరోసా వేయాల్సి ఉండంగా రెండుసార్లు ఎగ్గొట్టి ఒక్కసారి మాత్రమే రైతు భరోసా నిధులు జమచేసి సంబరాలు చేసుకోవడం ఏంటని ఎద్దేవా చేశారు.కెసిఆర్ హయాంలో 11 సార్లు రైతు భరోసా నిధులు జమ చేసినప్పుడు ఎన్నిసార్లు సంబరాలు చేసుకోవాలని ప్రశ్నించారు.రైతు చనిపోతే ఐదు లక్షల బీమా రూపంలో రైతు బీమా పథకం ఉండేదని ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక దాని ఊసే లేదని ఎద్దేవా చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మినహా ఇతర పథకాలేవీ అమలు కావడం లేదని ఇప్పుడు కూడా ఎన్నికలు వచ్చాయని రైతు భరోసా నిధులు వేస్తున్నారని మళ్లీ సార్వత్రిక ఎన్నికల వరకు రైతు భరోసా వేస్తారన్న గ్యారెంటీ లేదని తెలిపారు.గతంలో ఆరు లక్షల 43 వేల రేషన్ కార్డులు ఇచ్చినప్పుడు అప్పటి ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎలాంటి హంగామా చేయలేమని నేడు ఎన్నికల కోసం రేషన్ కార్డులు అంటూ కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేసుకుంటుందని ఆరోపించారు. గతంలో గ్రామాల నుండి నీళ్ల కోసం బోర్లు వేయాలని ట్రాన్స్ఫార్మర్స్ కావాలని ఖాళీ బిందెల ప్రదర్శనలు జరిగేవని కెసిఆర్ వచ్చిన తర్వాత మిషన్ భగీరథ ద్వారా నీటి కష్టాలు కరెంట్ కష్టాలు తీర్చితే నేడు మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పాత రోజులు గుర్తుకు వచ్చే విధంగా కొనసాగుతుందని అన్నారు.అధికారులు ప్రజల పక్షంగా పనిచేయాలని అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరించడం ఏంటని ప్రశ్నించారు.కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల కింద ఇచే లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తానన్న మాట ఏమైందని ప్రశ్నించారు. మహిళలకు 2500 రూపాయల పింఛన్ ఇస్తానని, కాలేజీలకు వెళ్లే యువతులకు స్కూటీలు ఉచితంగా పంపిణీ చేస్తానన్న మాట రేవంత్ రెడ్డి మర్చిపోయాడని విమర్శించారు. మండలాలలో సమన్వయ కమిటీలు వేసుకొని గ్రామ గ్రామాన పర్యటించి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాల గురించి విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించి రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి అరవింద్ రెడ్డి, మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు రాజు నాయక్, మాణిక్ రెడ్డి,మాజీ వైస్ చైర్మన్ వెంకటేష్, మాజీ సర్పంచులు నరసింహారెడ్డి, సత్యనారాయణ,మాణిక్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి సత్యనారాయణ మాజీ ఎంపీటీసీ బద్దం సురేందర్ రెడ్డి,తలారి నాగేందర్, ఇంద్రసేనారెడ్డి, రాఘవేందర్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పింఛన్లు పెంచకుంటే సీఎం రాజీనామా చేయాలి

పింఛన్లు మంజూరు చేయకుండా నాలుగైదు ఏళ్లుగా నిర్లక్ష్యం కొనసాగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇలాంటి హామీలు అమలు చేయగలుగుతున్నప్పటికీ తెలంగాణలో మాత్రం నిర్లక్ష్యంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ తప్పులు చేస్తుంటే ప్రతిపక్షాలు మాత్రం స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. రాజకీయ లబ్ధికోసమే ప్రతిపక్షాలు మౌనం వహిస్తున్నాయని మండిపడ్డారు. కార్యక్రమంలో వినయ్ కుమార్ పాల్గొన్నారు.

# భాజాపా రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన నాయకులు



**తలకొండపల్లి జూలై 16(జనంసాక్షి):** ఇటీవల నూతనంగా తెలంగాణ రాష్ట్ర భాజపా అధ్యక్షులుగా ఎన్నికైన మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచందర్ రావు,ను హైదరాబాదులోని వారి స్వగృహంలో బుధవారం తలకొండపల్లి మండల బీజేపీ నాయకులు ఇమ్మడి మహేష్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చెరుకు మణికంఠలు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా భాజాపా పార్టీని గ్రామ మండల స్థాయిలలో బలోపేతం చేసి,వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేసి కమలం పువ్వు జెండాను ఎగరవేసే విధంగా పార్టీ పటిష్టత కోసం పనిచేయాలని భాజపా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచందర్ రావు సూచించినట్లు తెలిపారు.

### 4 నుంచి 6 ఏళ్లలోపు పిల్లలకు

# డిటిపి - పోలియో బూస్టర్‌ను వేయించాలి

- మల్కాజ్‌గిరి కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ డాక్టర్ కర్రా రమేష్ రెడ్డి



**హైదరాబాద్, 15 జూలై (జనంసాక్షి):** పిల్లల టీకా ప్రయాణంలో కీలకమైనప్పటికీ, తరచుగా విస్మరించబడే దశగా గుర్తించబడిన పాఠశాల విద్య ప్రారంభ దశలో పిల్లలకు బూస్టర్ డోసులను ఇవ్వాలని నిపుణులు కోరుతున్నారు. డిఫ్తీరియా, ధనుర్వాతం, పెర్టుస్సిస్ (కోరింతదగ్గు) మరియు పోలియో బారిన పడకుండా ఉండేందుకు ఇది తప్పని సరి అని వారు చెబుతున్నారు. 4 నుండి 6 సంవత్సరాల వయసు మధ్య ఇవ్వబడిన ఈ మోతాదు, పిల్లలు పెద్ద సమూహాలను చేరుకున్నప్పుడు , కొత్త వాతావరణాలను ఎదుర్కొనేటపుడు రక్షణను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇండియన్ నేషనల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ (ఎన్ఐపీ) 6, 10 మరియు 14 వారాలలో డీటీపీ టీకాలు, 16 నుండి 24 నెలలకు బూస్టర్‌తో కూడిన టీకాలు వేయాలని వివరిస్తుంది. పోలియో టీకాలు కూడా పాక్షిక మోతాదులలో ఇవ్వబడతాయి. అయితే, పిల్లలు పాఠశాల ప్రవేశ వయస్సు వచ్చే సమయానికి, ముందస్తు టీకాల నుండి రక్షణ తగ్గిపోయి, వారిని ఎక్కు వ ప్రమాదంలో పడేస్తుం దని పరిశోధనలు చెబుతున్నాయి. "4 నుండి 6 సంవత్సరాల మధ్య, పిల్లలు పాఠశా లలు, ఉద్యానవనాలు , బహిరంగ సభలు వంటి ఉమ్మడి ప్రదేశాలలో ఎక్కువ సమయం గడపడం ప్రారంభిస్తారు" అని హైదరాబా ద్‌లోని మల్కాజ్‌గిరికి చెందిన కన్సల్టెంట్ పీడియా ట్రిషియన్ డాక్టర్ కర్రా రమేష్ రెడ్డి చెప్పారు. "ఈ దశలో, వారు ముందుగా పొందిన టీకాతో పొందిన రోగనిరోధక శక్తి క్షీణిస్తోంది. తగినంత రక్షణను పునరుద్ధరించడానికి, రోగ నిరోధక శక్తి అంతరాల ను పరిష్కరించటానికి పాఠశాల-ప్రవేశ వయస్సులో బూస్టర్ అవసరం" అని అన్నారు. భారత దేశంలో పోలియో వంటి వ్యాధులు విస్తృతంగా కనిపి ంచనప్పటికీ , సమీప దేశాలలో వైరస్ వ్యాప్తి చెందు తూనే ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న సమాజాలలో సబ్‌క్లినికల్ ట్రాన్స్‌మిషన్ గుర్తించబడిన ప్రమాదం గా నిలుస్తుంది. కనుక ఈ బూస్టర్‌ను వ్యాధి నివారణ , ప్రజారోగ్య స్థిరత్వంలో ముఖ్యమైన భాగం గా నిలుస్తుంది. ప్రభావవంతమైన కవరేజీకి మద్దతు ఇవ్వడానికి, ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియా ట్రిక్స్ ఒకే మోతాదుతో నాలుగు వ్యాధుల నుండి రక్షించే ఆధునిక కాంబినేషన్ టీకాలను సిఫార్సు చేస్తుంది. ఇవి పిల్లల పాఠశాల సంవత్సరాల్లో ఉపయోగకరంగా ఉంటాయి, ఇక్కడ అధిక- అనుస ంధానిత వాతావరణాలు ప్రసార సామర్థ్యాన్ని పెంచుతాయి. డాక్టర్ రెడ్డి మాట్లాడుతూ "ఈ బూస్టర్ ఐచ్ఛికం కాదు. ఇది షెడ్యూల్ చేయబడిన, సైన్స్-ఆధారిత రోగనిరో ధకత ప్రయాణంలో భాగం, పాఠశాల ప్రవేశ వయస్సులో పిల్లలు ఎదుర్కొనేరోగ నిరోధక సమస్యలను అధిగమించడం కోసం ప్రత్యే కంగా అందించబడుతుంది.

ఇది ముందుగా ఆలస్యం అయిన ఏవైనా వదిలివేసిన మోతాదులను కవర్ చేసే అవకాశాన్ని కూడా అందిస్తుంది" అని అన్నారు. అవగాహన పెరుగుతున్న కొద్దీ, అనేక పాఠశాలలు అడ్మిషన్ ప్రక్రియలో నవీకరించబడిన టీకారికార్డులను కోరడం ప్రారంభించాయి. తల్లిదండ్రులు తమ వైద్యులను సంప్రదించి, విద్యాసం వత్సరం ప్రారంభమయ్యే ముందు పాఠశాల ప్రవేశ వయస్సు బూస్టర్ పూర్తయ్యేలా చూసుకోవాలని ఆరోగ్య సంర క్షణ ప్రదాతలు సలహా ఇస్తున్నారు.

# మీ సేవ నిర్వాహకుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**హైదరాబాద్, జూలై 16 (జనంసాక్షి):** తెలంగాణలో మీ సేవ నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ బుధవారం తెలంగాణ మీ సేవ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రత్యేక కమిషనర్ సంజయ్ కుమార్, తెలంగాణ ప్రభుత్వ ఎలక్ట్రానిక్ సర్వీసెస్ డెలివరీ (ఈఎస్‌డి) కమిషనర్ రవికుమార్‌లకు సమర్పించిన వినతిపత్రంలో కోరారు.సిఎస్ సి, ఎస్ పివి సంస్థలతో కుదుర్చుకున్న మీ సేవ సర్వీసుల అవగాహన ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు. దీని వల్ల మీసేవ ఆపరేటర్లు నష్టపోతున్నారని తెలిపారు .మీ సేవ లాగిన్‌లో ఆర్ఓఆర్, వన్ బి పహానిని తిరిగి మీ సేవ జాబితాలో చేర్చాలన్నారు. ప్రస్తుతం ఉన్న ఆధార్ సెంటర్లకు రూ.లక్ష 50 వేల డిపాజిట్లను వెంటనే రద్దు చేయాలని వారు కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆధార్ సెంటర్ నిర్వాహకులకు యుఐడిఎఐ వేసిన అన్ని ఫైన్లను తక్షణమే రద్దు చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మీసేవ నిర్వాహకులందరికీ ఆధార్ యుసిఎల్ సర్వీసులను ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం ఉన్న సమాజంలో ధరలు అమాంతగా పెరిగిపోయాయని, మీసేవ నిర్వాహకులకు ఇస్తున్న కమీషన్ తో నిత్యవసర సరుకులు కూడా కొనలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కమిషన్ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. మీ సేవలలో ఉన్న సర్వీసులకు సంబంధించిన సర్టిఫికెట్లు అన్ని ప్రభుత్వం నిర్ణయించిన సమయానికి అప్రూవల్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దీని వల్ల వినియోగ దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. చాలా సందర్భాల్లో పేమెంట్స్ ఎర్రర్స్ వస్తున్నాయని, కట్ అయిన పేమెంట్ రిఫండ్ రావడానికి చాలా సమయం పడుతుందని, పేమెంట్స్ త్వరితగతిన రిఫండ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.



రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మీ సేవ నిర్వాహకులకు విద్యుత్తు, ఇంటర్ నెట్, మీ సేవ సర్టిఫికెట్లు ఉచితంగా ఇవ్వాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా మీ సేవ నిర్వాహకులకు, వారి కుటుంబాలకు అన్ని హాస్పిటల్ లలో ఉచిత వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా మీ సేవ నిర్వాహకులు మరణిస్తే రూ. 25 లక్షల ఇన్స్ రెన్స్ ఇవ్వాలని కోరారు. అలాగే వారి కుటుంబాలకు ఎక్స్ గ్రేషియాను కూడా అందించాలని కోరారు. మీ సేవ ఆపరేటర్ మరణిస్తే వారి కుటుంబం రోడ్డున పడకుండా వారి కుటుంబంలోని వ్యక్తికి ఎలాంటి షరతులు లేకుండా మీ సేవ వారి పేరుపైన మార్చాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మీ సేవ నిర్వాహకులందరికి 150 గజాల చొప్పున స్థలాన్ని కేటాయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మీ సేవ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కె.ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి దయాసాగర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ మోయిన్, రాష్ట్ర కోశాధికారి చిలుకా సత్యనారాయణ, ఉపాధ్యక్షులు వహీద్‌బా, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్, సభ్యులు పద్మ సుధీర్, సిహెచ్ భాను ప్రసాద్ వినయ్ కృష్ణ పాల్గొన్నారు.

## గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

- 45 గంజాయి చాక్లెట్లు స్వాధీనం.వ్యక్తి రిమాండ్
- డిఎస్పీ బాలకృష్ణారెడ్డి



**తాండూరు జులై 16(జనంసాక్షి):** గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డి.ఎస్.పి బాలకృష్ణ రెడ్డి తెలిపారు. బుధవారం సమాచారం మేరకు సబ్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ అబ్దుల్ సాజిద్ , సిబ్బంది తో కలిసి పట్టణంలోని గొల్ల చెరువు ప్రాంతంలో ఉత్తర్ ప్రదేశ్‌కు చెం దిన దినేష్ నాయక్ తండ్రి సూరజ్ పాల్ సింగ్ వయసు 19 సంవత్సరాలు అదుపులో తీసుకొని అతని వద్ద నుండి 45 గంజాయి చాక్లెట్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. గంజాయి చాక్లెట్లను నేరస్థుడు తన స్వగ్రామంలో కొనుగోలు చేసి తీసుకొచ్చినట్లు విచారణలో తెలిసిందన్నారు. నిందితుని పైన ఎన్.డి.పి.ఎస్ చట్ట ప్రకారం కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ తరలించారు.

## ఆషాడ మాస గోరింటాకులో బిజెపి నాయకురాలు



**రాజేంద్రనగర్,జులై16(జనంసాక్షి):** ఆషాడ మాసంలో గోరింటాకు శుభ ఫలితాలను ఇస్తుందని బిజెపి సీనియర్ నాయకురాలు, జనహిత సేవ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు ఉమా మహేశ్వర రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక మహిళలతో కలిసి ఆమె గోరింటాకు పెట్టించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి ఉప కమిషనర్ రవికుమార్ పాల్గొని మహిళలకు స్వచ్ఛత పరిశుభ్రత, దోమల నివారణ పై అవగాహన కల్పించారు.

## ఎన్జీసీసీలో ఏఐ బూట్ క్యాంప్ కోర్స్

**రాజేంద్రనగర్, జూలై 16(జనంసాక్షి):** శాలిబండలోని ఎన్జీసీసీ కంప్యూటర్ శిక్షణ కార్యక్రమంలో ఏఐ బూట్ క్యాంప్ కోర్సు ప్రారంభమైందని నిర్వాహన సంస్థ యజమాని సయ్యద్ ఇమ్రాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఈ కోర్సును కూడా జూలై 25 నుంచి 31 వరకు ప్రతిరోజు మూడు గంటల ద్వారా అత్యధిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏఐ బూట్ క్యాంప్ ను కేవలం రూ.499 ఐన అతి తక్కువ ధరకే స్థానిక విద్యార్థులకు అందిస్తున్నామన్నాని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోని రాణించాలని ఆయన కోరారు.

## ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి



**శంకరపల్లి జూలై 16 (జనంసాక్షి):** విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి సుసింధర్ రావు ఆదేశించారు. శంకర్పల్లి మండలం జన్వాడ ఉన్నత పాఠశాలను ఆయన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులతో సమస్యలపై ఆరాతీశారు.పదవ తరగతి ఫలితాలు ఎంత మేరకు సాధించారు? తక్కువ శాతం రావడం పై ఉపాధ్యాయులపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇన్చార్జి ఎంఈఓ సయ్యద్ అక్బర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విద్యా సంవత్సరంలో మొదటి నుంచి పక్కాగా ప్రణాళిక సిద్ధం చేసుకుని పదవ తరగతి ఫలితాలు మెరుగుపడేలా చూడాలని సూచించారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారా లేదా ఎంతమందికి పంపిణీ అయ్యాయి ఇంకా ఎంతమందికి అందలేదు అనే విషయాలపై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు అందరూ తప్పనిసరిగా ఏకరూప దుస్తులు ధరించి పాఠశాలకు రావాలని, యూనిఫాం లేకుండా పాఠశాలకు రావద్దని హెచ్చరించారు. ఉపాధ్యాయులు వేళలు పాటించాలని ఇష్టానుసారంగా విధులకు హాజరైతే చర్యలు తప్పవని హెచ్చరించారు. మధ్యాహ్న భోజనం రుచిగా ఉందా లేదా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠ్యాంశాలు సక్రమంగా అర్థం అవుతున్నాయా లేదా ఉపాధ్యాయులు సరిగ్గా పాఠశాలకు వస్తున్నారా లేదా అని డీఈఓ సుసిందరావు ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంఈఓ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ అక్బర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆదాయం వచ్చే రూట్లలో బస్సులు నడిపించాలి

- ఉమ్మడి జిల్లా రీజినల్ మేనేజర్ శ్రీలత






**తాండూరు జులై 16(జనంసాక్షి):** అధిక ఆదాయం వచ్చే రూట్లలో బస్సులు నడిపించాలని ఉమ్మడి జిల్లా రీజినల్ మేనేజర్ శ్రీలత పేర్కొ న్నారు. బుధవారం తాండూరు ఆర్టీసీ డిపోను ఉమ్మడి జిల్లా రీజినల్ మేనేజర్ శ్రీలత సందర్శించారు.ఈ సందర్భంగా డిపోలో డ్రైవర్లు కండ క్టర్లు కార్యాలయ సిబ్బంది మెకానికల్ సిబ్బందితో విడివిడిగా సమావేశం నిర్వహించారు. సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. మహాలక్ష్మి పథకం అమలుతీరును అడిగి తెలుసుకున్నారు.డిపోలా ఆర్థిక వివరాలు ఖర్చులను పరిశీలించారు .ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా రీజినల్ మేనేజర్ శ్రీలత మాట్లాడుతూ..ఆర్టీసీ ఆదాయం పెంచేలా తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందితో చర్చించామన్నారు. ఎక్కువ ఆదాయం వచ్చే రూట్లలో బస్సులు నడిపించాలని తెలిపారు .సాధారణ పరిశీలనలో భాగంగా డిపోను సందర్శించినట్లు ఆమె వెల్లడించారు. ఆర్ఎంవెంట డివిఎం సరస్వతి, డిప్యూ టీ ఆర్ఎం మెకానికల్ సుగుణాకర్, డిపో మేనేజర్ సురేష్ కుమార్, ఉన్నారు.

# రామంతాపూర్ శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి

- రూ.40 లక్షల నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- సహకరించిన మందుముల పరమేశ్వర్‌రెడ్డి

**ఉప్పల్ జూలై 16 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం రామంతాపూర్‌లోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి ఏకంగా రూ.40 లక్షల నిధులను మంజూరు చేసింది. అందుకు సంబంధించిన ఆలయాల పునర్నిర్మాణం/ పునరుద్ధరణకు నిధులతో పాటు పరిపాలన అనుమతులు సైతం మంజూరు అయ్యాయి. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమే శ్వర్‌రెడ్డి ఆలయ నిర్మాణ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లారు.వారిద్దరి ఆమోదంతో ఆల యానికి రూ.40 లక్షల నిధులను రాబట్టారు. రామంతాపూర్‌లోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణం/పునరుద్ధరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధుల మంజూరు పత్రాన్ని పరమేశ్వర్‌రెడ్డి ఆలయ నిర్వాహకులకు అంద చేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డి , మంత్రి కొండా సురేఖకు, మందుముల పరమేశ్వర్‌రెడ్డికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.



కార్యక్రమంలో రామంతాపూర్ మల్లికార్జున స్వామి ఆలయ ఈ ఓ సురేందర్ ,దేవాలయ ఛైర్మెన్ నామ్ రాజీ రెడ్డి ,దేవాలయ ప్రధాన అర్చకులు శేఖర్ బాబు శర్మ,సతీష్ గౌడ్,లింగంపల్లి రామకృష్ణ ,యాదగిరి బాబు రావు,పాల్గొన్నారు.

## శుభోదయ కాలనీ భూగర్భ డ్రైనేజ్ సమస్యను పరిష్కరించండి

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, జులై 16 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శుభోదయ కాలనీ లో కాలనీవాసుల విజ్ఞప్తి మెరకు కాలనీలో పర్యటించి వారి సమస్యలను స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కాలనీలో భూగర్భ డ్రైనేజ్ సదుపాయం ఏర్పాటు చేసి చాలా సంవత్సరాలు కావటంతోతో పలు చోట్ల డ్రైనేజ్ మాన్ హోల్స్ ధ్వంసమై, మురుగునీరు బయటికి రావడంతో దూర్వసనతో తీవ్ర అవస్థలు పడుతున్నామని, చిన్నపాటి వర్షానికి రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ నీరు నిలుస్తుందని తెలపడం తో కార్పొరేటర్ వెంటనే సం బంధిత జలమండలి సిబ్బందితో మాట్లాడి భూగర్భ డ్రైనేజ్ మాన్ హోల్స్ మరమ్మతులు జరిపించాలని వారు తెలియజేశారు. అవసరం అయితే కొత్త భూగర్భ డ్రైనేజ్ లైనుకు ప్రతిపాదనలు పంపాలని అధికారులను వారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు గఫూర్, గడ్డం సత్యనారాయణ, వెంకటస్వామి, మహిళలు, పాల్గొన్నారు.

# దోమ కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ

- విద్యార్థులకు ప్రతిరోజు పౌష్టిక ఆహారం అందించాలి
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**దోమ జులై 16 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని దోమ కేజీబీవీ పాఠశాలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆకశ్మీక తనిఖీ చేయడం జరిగింది. విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది. మరియు విద్యార్థుల తరగతి గదికి వెళ్లి విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించాలని తెలియజేశారు. విద్యార్థుల తరగతిగదిలో సబ్జెక్టుకు సంబంధించిన విషయాలు అడిగి తెలుసుకున్నారు.భోజనం బాగలేదని, మెనూ పాటించడం లేదని, సిబ్బందిని హెచ్చరించారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం, పౌష్టిక ఆహారం అందించాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలని తెలిపారు.మధ్యాహ్నభోజనం బియ్యంను పరిశీలించడం జరిగింది.విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దోమ మండల తహసీల్దార్ గోవిం దమ్మ, డీటీ నర్సింలు ,ఎంపీడీఓ గ్యామా, విద్యాధికారి వెంకట్, కేజీబీవీ ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## బీసీలకు రిజర్వేషన్లు చారిత్రాత్మకత నిర్ణయం

- సర్దార్ నగర్ మార్కెట్ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి



**షాబాద్, జూలై 16(జనంసాక్షి):** స్థానిక సంస్థ ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు చారి త్రాత్మక నిర్ణయం అని సర్దార్ నగర్ మార్కెట్ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మాట్లాడుతూ... పది సంవ త్సరల కాలంలో బీసీల గురించి బిఆర్ఎస్ ప్రభు త్వం ఏనాడు పట్టించు కున్న దాఖలాలు లేవన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల లోనే బీసీలకు తగిన గౌరవం కల్పిస్తూ వారిని అన్ని రంగాలలో ప్రోత్స హిస్తుందని అన్నారు రాజకీయంగా బీసీలు ఉన్నత స్థానంలో నిలిచేందుకు రిజర్వేషన్లు ఎంతో దోహదపడతాయన్నారు బిసిలు రాజకీయంగా ఎదిగేందుకు 42 శాతం రిజర్వే షన్లు కల్పించి బీసీల పట్ల కాంగ్రెస్కు ఉన్న నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు. అంతే కాకుండా ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ,రైతుబం ధు, సన్న బియ్యం, లాంటి ఎన్నో పథకాలు అందిస్తూ ప్రజల మన్ననలు పొం దుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వ మని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా అన్ని గ్రామాలలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయ మని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమ్మరి వేణుగోపాల్, పిసరి వెంకట్ రెడ్డి, పిసరి జగన్మోహన్ రెడ్డి, స్థిరంగాపురం అమరేందర్ రెడ్డి, పట్లోళ్ల రాజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆగమయ్య నగర్ కాలనీలోని టన్నెలింగ్ పనులను పరిశీలించిన

- కొప్పుల నర్సింహ్మా రెడ్డి



**హయత్ నగర్, జులై 16 (జనంసాక్షి):** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఆగమయ్య నగర్ కాలనీలో నెలకొన్న మౌలిక సదుపాయాల లోపాలను దృష్టిలో పెట్టుకుని, లోతట్టు ప్రాంతమైన ఈ కాలనీలో వర్షపు నీరు నిలవకుండా ఉండేందుకు టన్నెలింగ్(భూగర్భమార్గంగా) పనులు విజయవాడ నేషనల్ హైవే రోడ్డు అవతల నుండి ఇవతల వైపు వరకు చేపట్టి కె.ఎల్.ఎమ్ వద్ద బాక్స్ నాలాకు సరైన లెవెల్స్ తో కలపడం తో ఈ అభివృద్ధి కార్యక్రమం పురోగతిని స్వయంగా స్థానిక కాలనీ వాసులతో కలిసి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి సందర్శించి, పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు వేగంగా పూర్తి చేయాలంటూ పలు సూచనలు చేశారు. ఇంజనీరింగ్ శాఖ ఎస్ ఈ అధికారి, గుత్తేదారుతో ఫోన్‌లో చర్చించారు. కాలనీ వాసులతో మాట్లాడి వారి అభిప్రాయాలను అడిగి, వారికీ భరోసా ఇచ్చారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మన డివిజన్‌లో అన్ని ప్రాంతాలలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం కోసం నిరంతరంగా కృషి చేస్తున్నానని వారు అన్నారు. వనస్థలిపురం నుండి దాదాపు 30 కాలనీలకు సంబంధించి టన్నెలింగ్ వర్షపు నీరు నిలిచిపోవడం, రోడ్ల పై మురుగు నీరు రావడం వంటి సమస్యలు తొలగిపోతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, కాలనీ అధ్యక్షులు యాదయ్య, శ్రీరాములు, ఆంజనేయులు, వసుధ, సుజాత, వెంకట్రామిరెడ్డి, వెంకట చారి, వెంకటయ్య, పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి దీవేనలు ప్రజలందరిపై ఉండాలి

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**కేశంపేట జూలై 15 (జనంసాక్షి) :** పోచమ్మ తల్లి దీవేనలు ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల పరిధిలోని సంగేమ్ పోచమ్మ తల్లి విగ్రహా ప్రతిష్టాపన మహొత్సవాన్ని గ్రామస్తులు వైభవంగా నిర్వహించుకున్నారు. ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవరచుకోవాలన్నారు. గ్రామ దేవతల కరుణాకటాక్షం గ్రామ ప్రజలపై ఉండి ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ వీరేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య యాదవ్, కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు రాణి, నాయకులు కృష్ణారెడ్డి, రఘునాయక్, బీస కరుణాకర్ రెడ్డి, పల్లె ఆనంద్, లంకాల సురేష్ రెడ్డి , వై. గిరి యాదవ్ , యెన్నం శ్రీధర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, తైద పర్వతాలు, యస్. రూప్లా నాయక్, వై. శ్రీనివాస్ యాదవ్, చేవెళ్ల నర్సింహులు, అనసూయమ్మ, ఇబ్రహీం, వినయ్ రెడ్డి, జంగయ్య, వెంకటేష్, విజయా రెడ్డి, ఎదిరే నాగేశ్వర్,గుండె గళ్ళ అంజయ్య, మల్లేష్ అఖిల్, మధు, నరేష్,రాములు, గ్రామస్తులు, మహిళలు.

## జిల్లా బిజెపి స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్‌గా బాలేశ్వర్ గుప్తా

- శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి



**వికారాబాద్ జులై 16, (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా బిజెపి పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్‌గా నియమితులైన యాలాల్ మండల మాజీ ఎంపీపీ, మాజీ డైరెక్టర్ సింగల్ విండో తాండూర్ బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే బాలేశ్వర గుప్తాకు శుభాకాంక్షలు తెలిపిన వికారాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో వికారాబాద్ జిల్లాలోని భారతీయ జనతా పార్టీ మెజారిటీ స్థానాలు గెలుచుకుంటుందని ఎన్నికలకు సంబంధించి బిజెపి రాష్ట్ర నాయకత్వం పార్టీలో ఎక్కువ అనుభవం ఉండి స్థానిక సంస్థలలో మాజీ సర్పంచ్, పిఏసిసి చైర్మన్, మండల ఎంపీపీ అధ్యక్షునిగా, 2009లో తాండూర్ అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేసి నిరంతరం ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేసే ఉద్యమ నాయకుడు తాళ్లపల్లి బాలేశ్వర్ గుప్తాను వికారాబాద్ జిల్లా ఎన్నికల కన్వీనర్ గా నియమించడం ఎంతో సంతోషదాయకమని వారి నాయకత్వంలో మంచి ఫలితాలను జిల్లాలో శాడిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద్ రెడ్డి, సీనియర్ నాయకులు ప్యాట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి



మర్పల్లి జూలై 16 (జనంసాక్షి): బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోరారు. బుధవారం మర్పల్లి మండలం కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వట్టి మాటలు చెప్పడం తప్ప రిజర్వేషన్లపై దృష్టి లేదని, అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టామని ఉపన్యాసాలు ఇస్తూ కాలయాపన చేస్తుందని అన్నారు. కామారెడ్డిలో ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన బీసీ డిక్లరేషన్ను అమలు చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అంజయ్య గౌడ్, మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్,మాజీ నర్సాపూర్ సర్పంచ్ అనిల్, పాల్గొన్నారు.

## నిజమైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించాలి

- బహుజన్ సమాజ్ పార్టీ అసెంబ్లీ కార్యదర్శి రాపోల్ నర్సిములు



దోమ జూలై 16 (జనంసాక్షి): వికారాబాద్ జిల్లా దోమ మండల కేంద్రంలో దోమ మండల ఎంపీడీఓ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దోమ మండల బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షులు రాపోల్ నర్సింలు మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో పూర్తిగా ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు ఇవ్వాలని రేకులషెడ్డు గుడిసెలో ఉంటున్న వారిని గుర్తించి మండల ఎంపీడీవో గ్రామ సెక్రెటరీ పరిశీలించి గుర్తించి అర్హులు అయిన వాళ్లకే ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది.ఇల్లు లేని పేదలకు కాకుండా అధికార పార్టీలో ఉన్న వాళ్లకు మాత్రమే చేస్తున్నారు.పేదలను గుర్తించకపోతే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని ఈ సమస్యను పరిష్కరించకపోతే త్వరలో పెద్ద ఎత్తున బహుజన్ సమాజ్ పార్టీ నుండి నిరసన కార్యక్రమాలు చేస్తామని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాపోల్ వెంకట్, దస్తయ్య, వెంకట్, పాల్గొనడం జరిగింది.

## మంచి నీటి పైప్ లైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్



హయత్ నగర్, జూలై 16 (జనంసాక్షి): హయత్‌నగర్ డివిజన్‌లోని హైకోర్టు కాలనీలో నూతన మంచి నీటి పైప్ లైన్ పనులను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు పైప్ లైన్ నిర్మాణం జరుగుతున్న వీధిలో పూర్తి స్థాయిలో పైప్ లైన్ నిర్మాణం కోసం మరొక్క 18ఫీట్ల పైప్ లైన్ ఎక్స్ టెన్షన్ చేయవలసిందిగా కార్పొరేటర్‌కు వారు విజ్ఞప్తి చేశారు. కార్పొరేటర్ అధికారులతో మాట్లాడి పైప్ లైన్ ఎక్స్‌టెన్షన్ కోసం చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీసంక్షేమ సంఘం సభ్యులు, పాల్గొన్నారు.

# జిల్లా ఎలక్షన్ కన్వీనర్‌గా బాలేశ్వర గుప్తా నియామకం

- కష్టపడే వ్యక్తిత్వానికి దక్కిన ఫలితం
- రాష్ట్రవ్యాప్తంగా మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తాకు ప్రత్యేక స్థానం
- బాలేశ్వర గుప్తా సిద్ధాంతాలను గుర్తించిన బిజెపి రాష్ట్ర అధిష్టానం



తాండూరు జూలై 16(జనంసాక్షి): వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం యాలాల మండల మాజీ ఎంపీపీ, బిజెపి రాష్ట్ర నాయకులు బాలేశ్వర్ గుప్తా భారతీయ జనతా పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర అధిష్టానం వికారాబాద్ జిల్లా ఎలక్షన్ కన్వీనర్‌గా బాధ్యతలు కట్టబెట్టింది. సామాన్యుడికి కూడా అండలం వేసే బిజెపి కష్టపడ్డ ప్రతి ఒక్కరిని గుర్తించి ప్రాధాన్యత ఇస్తుందనడానికి ఇది ప్రత్యేక నిదర్శనం. గ్రామపంచాయతీ సర్పంచ్ గా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారం భించిన తాళ్లపల్లి బాలేశ్వర్ గుప్తా అంచలంచలుగా ఎదుగుతూ యాలాల మండల పిఏసిఎస్ చైర్మన్ గా తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారు. మండల వ్యాప్తంగా తనకున్న పేరు ప్రఖ్యాతులు, మంచి పేరుతో ఎంపీపీగా యాలాల మండల బాధ్యతలు స్వీకరించి మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లారు. 2009వ సంవత్సరంలో భారతీయ జనతా పార్టీ తరపున తాండూరు అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా బరిలో నిలిచారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరపున పోటీ చేసిన కొండా విశ్వే శ్వర్ రెడ్డి గెలుపులో ప్రధాన భూమిక పోషించారు. జిల్లా వ్యాప్తంగా యాలాల మండలం నుండి అత్యధిక ఓట్లను బిజెపికి అందించడంలో క్రియాశీలక పాత్ర పోషించారు. తాండూరు నియోజకవ ర్గంలోనే అత్యధిక ఓట్లు యాలాల మండలం నుండే రావడం బాలేశ్వర గుప్తా అంకిత భావానికి, అకుంఠిత దీక్షకు ప్రత్యక్ష నిదర్శనం. తనకు అప్పగించిన ఏ చిన్న పనైనా, ఎంత పెద్ద పనైనా అల ఒకగా భుజస్కందాలపై వేసుకొని విజయ తీరాలకు చేర్చడంలో బాలేశ్వర గుప్తాకు ఎదురు లేదు. రాష్ట్ర అధిష్టానం వికారాబాద్ జిల్లా ఎన్నికల కన్వీనర్ గా బాధ్యతలు అప్పగించడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని, ఆ బాధ్యతను ముందుకు తీసుకు వెళ్తూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి విజయానికి కృషి చేయడమే కాకుండా ప్రతి గ్రామంలో బిజెపి జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతానని ఈ సందర్భంగా బాలేశ్వర గుప్త తెలిపారు. ఇంత గొప్ప బాధ్యతను కట్టబెట్టిన పార్టీ అధిష్టానా నికి, తనపై నమ్మకం ఉంచి తనకు పదవి నందించడంలో క్రియాశీల కంగా వ్యవహరించిన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు , చేవెళ్ల ఎంపీ కొండా వికారాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు రాజశేఖ ర్‌లకు ప్రత్యేక కృతజ్ఞ తెలిపారు. తన వెన్నంటి ఉంటూ తన విజయంలో క్రియా శీలక భూమిక పోషించిన బిజెపి కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మణికొండ మంచినీటి సమస్యపై బీఆర్ఎస్ వినతి పత్రం



రాజేంద్రనగర్,జూలై16(జనంసాక్షి): మణికొండ మునిసిపాలిటీ వాసుల మంచి నీటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జలమండలి జి.ఎం కు బీఆర్ఎస్ వినతి పత్రం అందజేశారు. మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు.లేఖ లోని ముఖ్యాంశాలుగా 2025 ఫిబ్రవరి 6న అల్కాపూర్ ఎల్.ఐ.సి కాలనీలోని రిజర్వాయర్ లను తూతూ మంత్రంగా ప్రారంభించి, నీటి సరఫరా జరగకపోవడం పట్ల అధికారుల తీరుపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, పెద్ద, పెద్ద అపార్ట్మెంట్ లకు కట్టడి లేని విధంగా నీటి సరఫరా చేస్తూ సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ విషయమై సంబంధిత అధికారులు దర్యాప్తు చేయాలని కోరారు.సామాన్య ప్రజల వద్ద నీటి బిల్లులు ముక్కు పిండి బిల్లులు వసూలు చేస్తున్నారని, చట్ట పరిధిలోని వాల్యు ఛార్జీలు వసూలు చేస్తున్నారని కానీ అందుకు ప్రతి ఫలంగా ఛార్జీ చేసిన మేర నీటిని విడుదల చేయడం లేదని ప్రతి ఇంటికి సమానంగా నీటిని సరఫరా చేయాలని కోరారు. మునిసిపల్ చట్ట పరిధి ప్రకారం 240 గజాల ఇండ్లు, అపార్ట్మెంటు మాదిరి కట్టడాలకు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ లు జారీ చేయవలసిన అవసరం లేదని, ఈ తెలంగాణ రాష్ట్ర మునిసిపాలిటీ అంతర్భాగమైన జలమండలి అధికారులకు ఎంత మాత్రం అధికారం లేదని, కానీ జలమండలి అధికారులు చట్టం మా చుట్టం అనుకొంటూ తమ ఇష్టానుసారం వ్యవహరిస్తూ మునిసిపల్ పర్మిషన్‌కు విరుద్ధముగా కట్టడం కట్టావని దృష్టికి తెస్తూ చట్టానికి తూట్లు పొడుస్తూ తమ ఇష్టానుసారం మెదులుతూ ఇబ్బడి ముబ్బడిగా జలమండలి నీటి సరఫరాకు బిల్లులు వసూలు చేయడం సబబు కాదని డిమాండ్ చేస్తూ, ప్లకార్డులు చేతబట్టి నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కుంభగళ్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, లక్ష్మణ్ రావు అందే, రూపారెడ్డి, రాజేంద్ర ప్రసాద్, సంగం శ్రీకాంత్, కిరణ్ యాలాల, బొడ్డు శ్రీధర్, బాబు రావు, ఆరిఫ్ మొహమ్మద్, షేక్ ఆరిఫ్ పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా పిల్లలతో సహా గృహిణి అదృశ్యం



శేరిలింగంపల్లి, జూలై 16 (జనంసాక్షి) : ఓ గృహిణి అనుమానాస్పదంగా ఇంట్లో నుండి అదృశ్యమైన సంఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ మేరకు చందానగర్ సిఐ వెల్లడించిన వివరాల ప్రకారం ఓల్డ్ హఫీజ్పేట్ సాయినగర్‌లో నివాసము ఉండే నాగబత్తిని గోపి వృత్తిరీత్యా చెఫ్‌గా పని చేస్తున్నాడు. ఇతనికి 29 సంవత్సరాల నాగ బత్తిని దివ్యతో గతంలో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ నేపథ్య ంలో సోమవారం రాత్రి భార్యాభర్తల మధ్య చిన్న గొడవ జరిగింది. కాగా మంగళవారం ఉదయం ఐదు గంటల ప్రాంతంలో తన విధులకు వెళ్లిన నాగభత్తిని గోపి ఆయన భార్య నాగబత్తిని దివ్యతో మాట్లాడేందుకై ఉదయం 8:30 గంటలకు ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది. అప్పటినుండి తరచుగా ఫోన్ చేస్తున్నా ఆమె ఫోన్ అందుబాటులో లేకపోవడంతో తన విధులను ముగించమని ఉదయం 11:30 గంటలకు తన ఇంటికి వచ్చి చూడగా ఇంటికి తాళం వేసి ఉంది. దీంతో తెలిసిన వారి వద్ద, బంధువుల వద్ద వాకబు చేసినప్పటికీ ఎలాంటి ఫలితం లేదు. ఈ క్రమంలో బుధవారం ఉదయం నాగబత్తిని గోపి చందానగర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నారు. అయితే నాగబత్తిని దివ్యకు తెలుగు మాత్రమే మాట్లాడడం వచ్చు అని, ఆమె ఇంట్లో నుండి వెళ్లిన సమయంలో ఎరుపు రంగు డ్రెస్ ను ధరించి ఉందని, ఆమెతోపాటు ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారని, ఎవరికైనా సమాచారం తెలిస్తే మియాపూర్ పోలీస్ స్టేషన్ కు అట్టి సమా చారాన్ని అందించాల్సిందిగా పోలీసులు కోరుతున్నారు.

## విద్యార్థులకు ఐడి కార్డులు, బెల్టులు పంపిణీ



యాచారం, జూలై 16 (జనంసాక్షి): మండల పరిధిలోని తక్కళ్ల పల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు చింత పట్ల గ్రామానికి చెందిన పదవ తరగతి 2006-07 బ్యాచ్, ఎస్వి జెసి 2007-09 ఇంటర్ బై పి సి బ్యాచ్ వారు విద్యార్థులకు ఐడి కార్డులు, బెల్టులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి పాండు రంగారెడ్డి హాజరై, మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పనకు దాతలు ముందుకు రావడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహ,పంచాయతీ కార్యదర్శి గోపాల్, ఎస్ఎంఎస్సి చైర్మెన్, టీచర్లు,అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ ఎవ్వరి కోసం..?

- జవాబుదారీతనం వదిలేసిన వాహనదారులు, అధికారులు
- ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం.. బాధ్యతను నెరవేరుద్దాం

**హైదరాబాద్, జులై 16 (జనంసాక్షి):** ప్రపంచంలోనే అత్యున్నతమైన నగరాలలో హైదరాబాద్ మహానగరం ఒకటి, కోటికిపైగా నివసిస్తున్న ప్రజలు, మరి అలాంటి మేటి హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ముఖ్యంగా కూడళ్లలో ట్రాఫిక్ జామ్‌లు ఎక్కువగా ఉంటున్నాయి. రోడ్లు ఇరుకుగా ఉండటం, ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకోవడం, సిగ్నల్స్ సరిగ్గా పనిచేయకపోవడం వంటి కారణాలు అందులో వాహనదారులు నియమనిబంధనలు పాటించకపోవడం. చాలా ప్రాంతాల్లో ఫుట్ పాత్ లను ఆక్రమించి దుకాణాలు లేదా ఇతర నిర్మాణాలు చేపట్టడం, తోపుడుబండ్లు రోడ్లపైననే నిలపడం వల్ల పాదచారులు రోడ్లపై నడవాల్సి వస్తుంది, వాహనాలు రోడ్ల మధ్యలో ఎదురెదురుగా నడిపిస్తున్నారు, విపరీతమైన ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది, మరి కొన్ని వాహనాలకు రద్దీగా ఉండే ప్రాంత్రాలలో రోడ్ల పక్కనే నిలిపివేస్తున్నారు, ఎప్పటికప్పుడు ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకుంటున్నాము. కొత్త మార్గాలను అన్వేషిస్తునామని చెప్తూనే ఉన్నారు. అమలు ఎప్పుడు అనేది భేతాళుని ప్రశ్నల మిగిలిపోయింది. ట్రాఫిక్ అధికారులు ప్రజల ఆరోగ్యం మీద ద్రుష్టి పెట్టి హెల్మెంట్ లేనివాళ్లకు చలాన్లు విధిస్తున్నారు. మరి ట్రాఫిక్ నియంత్రణకు ఎంత వరకు చర్యలు తీసుకుంటున్నారనేది ప్రత్యేక్షంగా చూస్తూనే వాళ్ళకే అర్థం అవుతుంది. ప్రజల నుంచి పన్నులు వసులు చేయడం ఎంత ముఖ్యమో, ప్రజలకు అందించాల్సిన విధులు కూడా అంతే అవసరం, వాహనదారులు ఎవ్వరివాళ్ళే ఒకటే పెనాలిటీ కదా, ఎవ్వరు చూడడం లేదు కదా అనే నిర్లక్ష్య ధోరణి ఎన్నో అవాంతరాలకు దారి తీసింది. పెనాలిటీ కట్టే వాళ్ళు ఎదో ఒక రూపంలో ఇతరుల నుంచే వసూలు చేస్తారు, అంటే వాళ్ళు చేసే తప్పులకు ఇతరులకు భారం అవుతుంది అనే ఆలోచన చేయకపోవడం శోచనీయం. అధికారులు ఫొటోస్ తీయడం జరిమానాలు విధించడం, వేసిన జరిమానాలు వసూలు చేయడమే కాకుండా, పది జరిమానాలు ఉన్న వాహనాలను సీజ్ చేయగలిగితే వాహనదారులలో మార్పు వస్తుంది. కేవలం డబ్బే ప్రదానం కాదు, ప్రాణమే ముఖ్యం అనేది ప్రతి ఒక్కరు గుర్తెరగాలి. చిన్నారులను వాహనాలలో పాఠశాలలు తీసుకెళ్లే తల్లిదండ్రులు ట్రాఫిక్ నియామలకు తగ్గట్టు ప్రవర్తించకపోవడం ఆ చిన్నారులకు పెద్దవాళ్లు చేసే చర్యలు సరైనవే అనే ఆలోచనలతో పెరుగుతారు, వాళ్ళు అలానే ట్రాఫిక్ నియమాలు పాటించకుండా ఉంటారు, ఈ చిన్న విషయాన్ని తల్లిదండ్రులు ఆలోచించకపోవడం పిలల్లకు పెనుశాపంగా మారుతుంది, వాళ్ళు నియంత్రణ కోల్పోయి ప్రయాణం చేస్తారు, అనుకోని ప్రమాదాలు జరిగితే బాధపడటం తప్ప ఇంకా ఏమి మిగలదు, రోడ్లపైన ఉండే జీబ్రా లైన్స్ గురించి కూడా చాల మందికి అవగాహనా లేకపోవడం అనేది ఆశ్చర్యకరమైన విషయాలే, ఉన్నతమైన చదువులు చదివినవాళ్లు, ఉన్నతమైన ఉద్యోగాలు చేస్తున్న వాళ్ళు సైతం జీబ్రా లైన్స్ మీద వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు, ఆర్టీసీ బస్సులు బస్సు స్టాండ్ వద్ద ఆగకుండా రోడ్ల మధ్యలో నిలిపివేయడం వెనక ఉండే వాహనాలకు ఎంత తీవ్రమైన ఇబ్బంది అనేది గ్రహించకపోవడం కూడా ఆశ్చర్యకరమే అవుతుంది. ప్రజలు బస్సు స్టాండ్‌లో నిలువకుండా రోడ్ల మధ్యలో వచ్చి నిలబడం ఏకాల్సిన బస్సులు రోడ్ల మధ్యలో నిలువడం ఎందరితో ఇబ్బంది అని తెలిసినా కూడా అలానే ప్రవర్తించడం, ఫ్రీ లెఫ్ట్ వద్ద వాహనదారులు నిబంధనలు పాటించకపోవడం ఎవ్వరికి వాళ్ళు విపరీతధోరణిలో వెళ్లడం ఆందోళన కలిగించే విషయమే అవుతుంది. ట్రాఫిక్ అవగాహనా లేకుండా వాహనాలు నడపడం వలన ఇతర దేశాలలో, ఇతర రాష్ట్రాలలో హైదరాబాద్ నగరం మీద దురభిప్రాయం ఏర్పడే అవకాశం ఉంటుంది. తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలు పాటించకపోవడం అందరి నిర్లక్ష్య ధోరణికి అద్దం పడుతుంది. ప్రజలైన, ప్రభుత్వమైనా వ్యాపార దృక్పధంతో కాకుండా సామజిక దృక్పధంతో ఆలోచిస్తే అనేక రకాల సమస్యలు రాకుండా నివారించే అవకాశం ఉంటుంది. హైదరాబాద్ నగర రోడ్ల అన్నిటికి ఒకవైపు ఉచిత పార్కింగ్ సౌకర్యాన్ని కలిపించి, మరోవైపు చిరు వ్యాపారుల తోపుడుబండ్లకు అవకాశం ఇస్తే చాల వరకు ట్రాఫిక్ సమస్యలు నివారణ అవుతాయి, అన్ని ప్రధాన జంక్షన్లలో ట్రాఫిక్ సిబ్బందిని అధికంగా నియమించి నిరంతరం ట్రాఫిక్ పర్యవేక్షణ జరిపితే కొంతవరకు ప్రజలలో మార్పు తీసుకరావడానికి అవకాశం ఉంటుంది. ట్రాఫిక్ నియమాల గురించి చిన్న తరగతి నుంచి కాలేజీ చదువుతున్న వారి అందరికి నిరంతరం ట్రాఫిక్ సమస్యల పట్ల అవగాహనా కలిపిస్తే వాళ్ళలో బాధ్యతను పెంపొందించే అవకాశం ఉంటుంది. చిన్న ఆలోచన పెను మార్పులకు దారితీస్తుంది. ట్రాఫిక్ నియంత్రణ ఎవ్వరికి వాళ్ళు తీసుకునే చిన్న మార్పు. అధికమైన ఫలితాలను తెస్తుంది.






డాక్టర్ వై.సంజీవ కుమార్
ఫౌండర్, ప్రెసిడెంట్, స్కై ఫౌండేషన్,
9393613555, 9493613555

# సేవ చెయ్యడంలోనే తృప్తి : అఫ్జల్ ఖాన్



**శామీర్ పేట్ జులై 16 (జనంసాక్షి):** సీనియర్ ఉద్యమ కారులు కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ శామీర్ పేట్ లోని తన నివాసంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులతో పాటు గ్రామానికి చెందిన పేద ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అఫ్జల్ ఖాన్ మాట్లాడుతు.. సమాజం లో అన్నిటికన్నా ముఖ్యమైనది నిస్సహాయులకు సేవ చేయటమేనని, ఇది ప్రతి మానవుని కనీస ధర్మమని అన్నారు. తాను చేసే సేవా కార్యక్రమా లకు ఎవరైనా చేదోడు వాదోడుగా సహాయం చేసినా,చెయ్యక పోయినా నిరంతరాయంగా నిస్సహాయ పేద ప్రజల పక్షాన సేవా కార్యక్రమాలు చేస్తూనే ఉంటానని తెలిపారు. సమాజంలో అందరు సేవా భావం కలిగి ఉండాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అఫ్జల్ ఖాన్‌తో పాటు నాయకులు ఉపాధ్యాయులు పినర్సింహా రెడ్డి, మహ్మద్ నిసార్ అహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరి ఆడపడుచులకు వస్త్రాలు అందజేత



**రాజేంద్రనగర్, జులై16 (జనంసాక్షి):** ఆషాడం మాస బోనాల పండుగను హైదర్ షాకోట్ లో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పి.రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం హైదర్ షాకోట్ గ్రామంలోని అమ్మవారి దేవాలయాలకు నిరంతరం సేవ చేస్తున్న కుమ్మరి ఆడపడు చులకు వారి నివాసంలో డిప్యూటీ మేయర్ రాజేందర్ రెడ్డి దంపతులు నూతన వస్త్రాలను అందజేశారు. బోనాల పండుగ ను అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జరుపుకునే విధంగా గత 5 సంవత్సరాలుగా బిజెఎంసి లో ఆయన ఎన్నడూ లేని విధంగా బోనాల పండుగ తన సొంత నిధులతో వెచ్చించి ఘనంగా నిర్వహిస్తున్నారు. మొదటి నుంచి గ్రామంలోని అమ్మవారి దేవాలయాల వద్ద స్వాగత తోరణాలు, దీపపు కాంతులు, స్వాగత సభ వేదికలు ఏర్పాట్లలో ఆయన దగ్గరుండి ఏర్పాట్లను సమకూరుస్తారు. గ్రామంలో బోనాల ఏర్పాట్లలో ఎక్కడ కూడా తగ్గకుండా వివిధ రాష్ట్రాల నుంచి కళాకారుల డప్పు వాయిద్యాల మధ్య పోతురాజుల విన్యాసాల తో గ్రామంలో బోనాల పండుగ అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. బోనాల మరుసటి రోజు ఫలహార బండి ఊరేగింపులో ఇసుక వేస్తే రాలనంత జనసంద్రంలో బోనాల పండుగ వైభవోపేత కళ సంతరించుకుంది. ఈ క్రమంలోనే అన్ని వర్గాల ప్రజలకు సముచిత గౌరవం దక్కేలా మహిళలను సన్మానించడం తో పాటు అన్ని విధాలుగా ఆదుకుంటూ ఆదరించడంతో ఆయన్ను గ్రామ ప్రజలు అక్కున చేర్చుకున్నారు.

# దోమలో ఘనంగా పోచమ్మ బోనాలు

- పూజలో పాల్గొన్న మాజీ సర్పంచ్ కె.రాజిరెడ్డి



**దోమ జులై 16 (జనంసాక్షి):** దోమ మండల కేంద్రంలో బుధవారం పోచమ్మ బోనాలు ఘనంగా జరిగాయి.గ్రామ మహిళా మణులు భక్తి శ్రద్దలతో బోనాల ఊరేగింపు ప్రసాదాల వడ్డీంపు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బోనాల ఊరేగింపు అనంతరం దోమ మాజీ సర్పంచ్ కె.రాజిరెడ్డి పాల్గొని అమ్మ వారికీ మొక్కులు చెల్లించు కొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పురోహితుడు జోషి శేషాద్రి రావు, వార్డ్ సభ్యులు బండి సాయిలు, యువకులు శ్రవణ్ కుమార్ రెడ్డి,ఈరారపు నారాయణ, పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- తుంకుంట మున్సిపల్ కమీషనర్ జ్యోతి



**శామీర్ పేట్ (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో మొక్కలు నాటి వారికి తడి,పొడి మరియు హానికరమైన చెత్త పై అవగాహన కార్యక్రమం, పర్యావరణ పరిరక్షణ,ఘన వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ రహిత సమాజం అనే అంశాలపై విద్యార్థులకు వ్యాసరచన, పెయిం టింగ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయులను విద్యార్థులను ఉద్దేశించి మున్సిపల్ కమిష నర్ ఎంఎన్ఆర్ జ్యోతి మాట్లాడుతూ..విద్యార్థులు పర్యా వరణ పరిరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత, మొక్కలు నాటడం,తడి, పొడి మరియు హానికరమైన చెత్తను వేరు చేయ్యడం, తరితర అంశాలపై విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.ఇష్రత్, అధ్యాపక బృందం, ఎన్‌సిసి విద్యార్థులు,కళాశాల విద్యార్థులు,పురపాలక సంఘ సిబ్బంది, పాల్గొన్నారు.

# అనాధాశ్రమంలో సంఘ సేవకుడు ఒగ్గు శ్రీశైలం యాదవ్ జన్మదిన వేడుకలు



**మోమిన్ పేట జూలై 16(జనంసాక్షి):** మోమిన్ పేట మండల కేంద్రంలో ఉన్నటువంటి చిల్డ్రన్స్ చారి టేబుల్ ట్రస్ట్ అనాధ బాల బాలికల మధ్య సంఘ సేవకుడు ఒగ్గు శ్రీశైలం యాదవ్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు అనాధ విద్యార్థులతో కేక్ కట్ చేయించి విద్యార్థులకు భోజనాలు నోటు పుస్తకాలు బహుమతిగా అందజేశారు మొరంగ పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ తనయుడు ఒగ్గు శ్రీశైలం యాదవ్ జన్మదిన వేడుకలు అనాధ విద్యార్థుల మధ్య జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని శ్రీశైలం యాదవ్ తెలిపారు ఆయనతోపాటు విద్యార్థులు బంధుమిత్రులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# మోత్కూర్ లో ఘనంగా బోనమ్మ బోనాలు

- గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరిన కెఎస్ఆర్ ట్రస్ట్ చేర్మెన్



**దోమ జులై 16 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో బోనమ్మ బోనాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కెఎస్ఆర్ ట్రస్ట్ చేర్మెన్ శరత్ కుమార్ రెడ్డి గ్రామదేవతలంతా నా గ్రామ ప్రజలను ఎల్లవేళలా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించు తల్లి అని కొనియాడారు. బోనాలు అనగా భోజనం లేదా ఆహారం అని అంటారు. వర్షాకాలంలో వర్షాలు బాగా కురిసి పంటలు సంసిద్ధంగా పండాలని బోనాల కార్యక్రమాన్ని నిర్వహిస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కెఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ, గ్రామ అధికార, అనధికారులు యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.....

# స్వయం సహాయక బృందాలు ఉత్పాదనలు పెంచుతూ వ్యాపారంలో రాణించాలి



**నిజాంపేట్ జూలై 16(జనంసాక్షి):** మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించే స్వయం సహాయక బృందాలు ప్రభుత్వం అందించే రుణాలను సద్వినియోగపరుచుకొని మరింత అభివృద్ధిలోకి రావాలని దుండిగల్ మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్ నాయక్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే100 రోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిల్ హాల్ నందు కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెప్మా విభాగంలోనీ స్వయం సహాయక బృందాలకు జూన్ సెకండ్ నుండి ఇప్పటివరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బౌరంపేట వారు 5 కోట్ల రుణాలను అందజేశారని , అదేవిధంగా ఆన్లైన్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ క్యూఆర్ కోడ్స్, మొదలగు వివరాలను ఎల్ఈడి స్క్రీన్ పైన అందరికీ ఎలా చేయాలో గ్రూపు మహిళలకు వివరించి తెలపడం జరిగిందని తెలిపారు. అలాగే ఇటీవల ఎక్కువగా సైబర్ నేరాలు జరుగుతున్నయని కావున ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ఎవరు ఓటీపీలను తెలియని వారికి చెప్పొద్దని, అలాగే ఏమైనా సైబర్ సంబంధించిన సమస్య ఉంటే వెంటనే 1930 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎస్ బి ఐ చీఫ్ మేనేజర్ శేఖర్ , రామచంద్ర రావు , ముకుల్ , ఫీల్డ్ ఆఫీసర్ నరేంద్ర కుమార్, మెప్మా సీఓ మంజుల, మెప్మా రిసోర్స్ పర్సన్స్, శాంత, రాణి ,మల్లేశ్వరి నాగమణి, మమత, మహిళ స్వయం సహాయక గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

# డిప్యూటీ మేయర్‌ను కలిసిన నూతన డీసీ



**హైదరాబాద్ జూలై 16 (జనంసాక్షి) :** సికింద్రాబాద్ సర్కిల్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్‌గా కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఆంజనేయులు.. గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డిని డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారంపై ఆయనతో చర్చించారు.

# ఏర్పుమళ్ళలో ఘనంగా పోచమ్మ అమ్మవారి బోనాల వేడుకలు



**బొంరాస్ పేట,జూలై 16 (జనంసాక్షి):** మండల పరిధిలోని ఏర్పుమళ్ళ గ్రామంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా నిర్వహించే పోచమ్మ అమ్మవారి బోనాల పండుగ అంగరంగ వైభవంగా జరిగింది.ఉదయం నుండి మహిళలు ఇంటిదగ్గర పిండి వంటకాలు తయారుచేసి,బోనాలను అందంగా ముస్తాబు చేసి సాయంత్రం డప్పు వాయిద్యాల మధ్య గ్రామపురవీధుల గుండా తిరుగుతూ కాకరవాని వాగు సమీపంలోని పోచమ్మ అమ్మవారి ఆలయానికి చేరుకొని భక్తిశ్రద్ధలతో ప్రదక్షిణలు నిర్వహించి నైవేద్యం సమర్పించి కోడిపుంజులు,కల్లు సాకతో అమ్మవారిని పూజించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్,వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు అంజిల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు,బంధువులు, చిన్నారులు యువకులు, పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# ప్రతి ఒక్కరూ బాధ్యతతో మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలి

- పచ్చని తెలంగాణ లక్ష్యంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి
- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల, జూలై 16 (జనంసాక్షి):** ప్రతి ఒక్కరూ బాధ్యతతో మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, పచ్చని తెలంగాణ లక్ష్యంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని వనమహోత్సవంతో గ్రామాలలో పచ్చదనం పెరుగుతుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. బుధవారం చేవెళ్ల పురపాలక సంఘం వందరోజుల కార్యక్రమంలో భాగంగా మోడల్ కాలనీ ఒక ఎకరం స్థలంలో మియా వాకి కాన్సెప్ట్ ప్లాంటేషన్ ఏర్పాటులో భాగంగా 3200 మొక్కలు నాటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం ఆలూరు గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమాస కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనాన్ని పెంచి ఆకుపచ్చని తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ వన మహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని వాటి పరిరక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని తద్వారా పర్యావరణాన్ని సంరక్షించిన వాళ్ళము అవుతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొని మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. అనంతరం చేవెళ్ల మున్సిపల్ పరిధిలో వన మహోత్సవంలో భాగంగా చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం అలవాటుగా చేసుకోవాలన్నారు. ప్రాణవాయువు ఇచ్చే చెట్లను నాటి ఆరోగ్యవంతమైన ప్రకృతిని భవిష్యత్ తరాలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి, పిసిసి ఉపాధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, పచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, చేవెళ్ల, ముడిమ్యాల సొసైటీ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, మండలం మహిళా అధ్యక్షురాలు దేవర సమతా వెంకట్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాములు, మాజీ సర్పంచులు దావల్గారి గోపాల్ రెడ్డి, నర్సింలు, మాజీ ఎంపీటీసీలు గుండాల రాములు, బక్కరెడ్డి రవీందర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎర్ర మల్లేష్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, చేవెళ్ల పిఎసిఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, చేవెళ్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి, మద్దెల శ్రీనివాస్, మున్సిపల్ మేనేజర్ రాఘవేందర్, మున్సి పల్ సిబ్బంది మహిళా సంఘాల సభ్యులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఏర్పుమల్లలో ఐమాక్స్ లైట్లు ప్రారంభం



**బొంరాస్ పేట,జూలై 16 (జనంసాక్షి):** మండల పరిధిలోని ఏర్పుమల్ల గ్రామంలో బుధవారం సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో రూ.5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన రెండు ఐమాక్స్ లైట్లను మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్,వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు అంజిల్ రెడ్డి స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచులు సంజీవరెడ్డి, ఎల్లప్ప గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు జగన్నాథ్ రెడ్డి, పిట్ల వెంకటయ్య ,యాదగిరి,గంజిపల్లి వెంకటయ్య,నట్టలి అంజయ్య,సందారం లక్ష్మయ్య, గణేష్, అనంతయ్య,చంద్రమౌళి,శేఖర్,వెంకటయ్య,కృష్ణయ్య,అంజిలయ్య, పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ నగర్‌లో ఉచిత రొమ్ము క్యాన్సర్ పరీక్ష శిబిరం




**అల్వాల్, జూలై 16 (జనంసాక్షి):** అల్వాల్మ సర్కిల్ మచ్చబొల్లారం మహాత్మా గాంధీ నగర్‌లో బుధవారం ఉచిత రొమ్ము క్యాన్సర్ పరీక్ష మరియు అవగాహన శిబిరం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర మోర్చ ప్రచార కార్యదర్శి మొయ్యి సుజాత ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో 20 ఏళ్లు దాటి ఉన్న మహిళలకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మొయ్యి సుజాత మాట్లాడుతూ “రొమ్ము క్యాన్సర్ రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ముందుగానే గుర్తించి చికిత్స చేయడం అత్యవసరం. ప్రారంభ దశలోనే గుర్తిస్తే రొమ్ము తొలగింపుకు అవసరం ఉండదు. భయపడాల్సిన అవసరం లేదు” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐజీ హాస్పిటల్స్, గ్రాన్యూల్స్ ఫార్మా కంపెనీ సహకారం అందించాయి. బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు మొయ్యి ప్రదీప్ సౌజన్యంతో, రాష్ట్ర మహిళా కార్యాలయ ఇన్‌చార్జి మరిపి ప్రసన్నలు పాల్గొన్నారు. ఈ శిబిరానికి 100కు పైగా మహిళలు హాజరయ్యారు.

# కల్తీకల్లుకు పాల్పడితే చర్యలు తప్పవు

- కల్లు పరిశుభ్రమైన వాతావరణంలో ఉంచాలి
- ఇంచార్జ్ ఎక్సైజ్ సిఐ కే.శ్రీనివాస్



**తాండూరు జులై 16(జనంసాక్షి):** కల్తీకల్లుకు పాల్పడితే చర్యలు తప్పవని ఇంచార్జ్ ఎక్సైజ్ సిఐ కే.శ్రీనివాస్ పేర్కొన్నారు.బుధవారం వికారాబాద్ జిల్లా ఆబ్కారి శాఖ అధికారి విజయ భాస్కర్ గౌడ్ ఆదేశానుసారం వికారాబాద్ జిల్లా సహాయ ఆబ్కారి శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో తాండూరు.ఎక్సైజ్ సిబ్బంది ,డిటిఎఫ్ వికారాబాద్ సిబ్బంది కలిసి మూకుమ్మడిగా పట్టణంలోని కల్లు డిపోలోని కళ్ళు నమూనాలను పరీక్షించారు. అక్కడ పరిశుభ్రమైన సీసాలు, పరిశుభ్రమైన తాగునీరు గురించి ఆరా తీయడం జరిగింది. డిపో యొక్క అధ్యక్షుడు మేఘనాథ్ గౌడ్ డిపోలో నిర్వహించబడే కల్లును పరిశుభ్రమైన వాతావరణంలో ఉంచాలని ఆదేశించారు. కల్లులో ఏమైనా మత్తు పదార్థాలు కలిపారా అని, రసాయన పరీక్షల నిమిత్తం మూడు సీలు వేయబడిన సీసాలను తీయించి నారాయణగూడ ప్రభుత్వ ప్రయోగశాలకు పంపించి పరీక్షిస్తామని తెలిపారు .ఈ సోదాలలో ఎస్ఐ నిజాముద్దీన్ , సిబ్బంది భీమయ్య, రవికిషోర్, రవి కిరణ్, కుమార్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశిక్షణ శిభిరంకు జ్యోతి ప్రజ్వలన



**రాజేంద్రనగర్,జూలై16(జనంసాక్షి):** జూలై 15, 16 తేదీల్లో జరగనున్న తెలంగాణ రాష్ట్ర 8 జిల్లాల ప్రశిక్షణ శిభిరం కు జ్యోతి ప్రజ్వలనతో ముందస్తు అడుగు పడింది. ఈ కార్యక్రమానికి కేంద్ర బొగ్గు గల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు , మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ లు రాష్ట్ర ప్రశిక్షణ కన్వీనర్ ఓ. శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ప్రశిక్షణ శిబిర సభ్యులు వై శ్రీధర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం చేశారు.